

మహిళా వర్సిటీ నుంచి రిపబ్లిక్ డే పెరేడ్‌కు

ప్రజాశక్తి - క్యాంపస్

భారతదేశంలో న్యూఢిల్లీ నందు జరిగే రిపబ్లిక్ డే పెరేడ్ కు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నుంచి హీనా ఫాతిమా యూనిట్ 7 వాలంటీర్, ఏపీ, తెలంగాణ కంటెంజంట్ లీడర్ గా డాక్టర్ కే స్వాతి యూనిట్ 8 ప్రోగ్రాం అధికారి ఎంపికైనారు. రిపబ్లిక్ డే పేరెడ్ కు డిసెంబర్ 31న హైదరాబాద్ నందు జరిగే ఓరియంటేషన్ కు వెళ్లి అక్కడ నుంచి ఢిల్లీకి బయలుదేరుతారని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొ. ఎమ్.విద్యావతి తెలిపారు. నెలరోజులు జరిగే శిక్షణలో పాల్గొని 2024 జనవరి 26న జరిగే రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగే కవాత్ కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తున్నటువంటి విద్యార్థి హీనా ఫాతిమా, కంటెంజెంట్ లీడర్ డాక్టర్ కే. స్వాతికి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ డి.భారతి అభినందనలు తెలిపారు. యూనిట్ 7 ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి.మాధవి, లా డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ మాధురి పరదేశి అభినందనలు తెలిపారు.

'మెగా' నిర్మాణం.. 'నత్త'లతో పోటీ..!

● 50శాతం పూర్తికాని ఆస్పత్రి నిర్మాణం ● 'ఊపిరి'లేని జగనన్న ప్రాణవాయువు ● 'కల'గానే వంద పడకల ఆస్పత్రి

ప్రజాశక్తి - గూడూరు టౌన్

గూడూరు ఏరియా ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా నెరవేర్చాలన్న స్థానికుల కల నెరవేరే పరిస్థితి లేదు.. మూడేళ్లుగా ఆస్పత్రి నిర్మాణ పనులను 'మెగా' కంపెనీ నత్తలతో పోటీ పడుతూ నిర్మిస్తూనే ఉంది.. 2020లో టెండర్ దక్కించుకున్న మెగా సంస్థ మూడేళ్లయినా పూర్తి చేయలేదు. తాజాగా జరిగిన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో జనవరిలోపు 50శాతం పనులు పూర్తి చేస్తామని, మార్చికల్లా పూర్తి స్థాయిలో అందిస్తామని సంస్థ వెల్లడించింది. అయితే మూడేళ్లుగా 50శాతం పూర్తి చేయని మెగా సంస్థ, మూడు నెలల్లో వందశాతం ఎలా పూర్తి చేస్తుందని స్థానికులు మండిపడుతున్నారు. మరోవైపు కరోనా సమయంలో 'ఊపిరి' అందించిన జగనన్న ప్రాణవాయువు మరుగున పడింది.

గూడూరు ఏరియా ఆస్పత్రికి డివిజన్ పరిధిలో వందలాదిమంది పేదలు వైద్యసేవలు పొందుతుంటారు. ఎంఎల్ఎ వెలగపల్లి వరప్రసాద్‌రావు కృషితో 100 పడకల ఆస్పత్రికి ప్రభుత్వం 21 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. 2020లో టెండర్ ప్రక్రియ ద్వారా మెగా సంస్థ కాంట్రాక్టును దక్కించుకుంది. దీంతో 2021లో ఆస్పత్రి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అప్పటినుంచి నేటివరకూ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతూనే ఉన్నాయి. 2024, మార్చికల్లా ఆస్పత్రి భవన నిర్మాణం పూర్తి చేసేలా అగ్రిమెంట్‌లో ఉంది. 21 కోట్లలో సివిల్ వర్క్సుకు 1 కోట్లు, ఆస్పత్రిలోని పరికరాలు, సామాగ్రికి పది కోట్లు కేటాయించారు. ఇప్పటివరకూ ఆస్పత్రి భవనాలకు ఐదు కోట్ల రూపాయలను ఖర్చు చేశారు. గడువులోగా పూర్తవుతుందా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

మరుగున పడిన ఆక్సిజన్ ప్లాంట్

గూడూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఎపుడూ రోగులతో కిటకిటలాడుతుంది. పట్టణ పరిసర ప్రాంత ప్రజలే గాక, డివిజన్‌పరిధిలోని సైదాపురం, వెంకటగిరి ప్రాంతాల్లోని పేదలు ఇక్కడికి వస్తుంటారు. కరోనా విలయతాండవం చేస్తున్న సమయంలో మెగా సంస్థ ముందుకొచ్చి రాష్ట్రంలో 13 ఆక్సిజన్ ప్లాంట్లను ఉచితంగా ఏర్పాటు చేసింది. అందులో భాగంగా గూడూరు ప్రభుత్వ ఆస్పరతికి ఒక ఆక్సిజన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. దాని విలువ దాదాపు 1.5 కోట్ల రూపాయలతో నిర్మించారు. అప్పటి నుంచి ఈ ఆక్సిజన్ ప్లాంట్ ఎంతోమంది ప్రాణాలను కాపాడింది. ఇటీవల ఆక్సిజన్ ప్లాంట్‌లోని బ్లోయర్ మరమ్మతు గురికావడంతో ప్లాంట్ మరుగున పడింది. ప్రస్తుతం అత్యవసర సమయంలో బయట నుంచి ఆస్పత్రి సిబ్బంది ఆక్సిజన్ సిలిండర్లను కొనుగోలు చేసి చికిత్స అందిస్తున్నారు. నెలకు 10-20వేల వరకు ఆర్థిక భారం పడుతోంది. ఇటీవల జరిగిన అభివృద్ధి సమీక్షా సమావేశంలో ఆక్సిజన్ ప్లాంట్‌ను త్వరితగతిన మరమ్మతులు చేపడతామని కమిటీ సభ్యులు తెలిపారు. మరి ఎప్పటికి వినియోగంలోకి తెస్తారో వేచి చూడాల్సిందే.

త్వరితగతిన పూర్తి చేస్తాం : డాక్టర్ షరీనా

ఆస్పత్రి భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. ఆక్సిజన్ ప్లాంట్‌ను మెగా సంస్థ డొనేట్ చేసింది. ఇటీవల బ్లోయర్ మరమ్మతుకు గురయ్యింది. ఈ విషయాన్ని మెగా సంస్థ దృష్టికి తీసుకెళ్లాం. ఈ పరికరం ఎక్కడా దొరకలేదని, త్వరలోనే ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించి ఆక్సిజన్ ప్లాంట్‌ను మరమ్మతు చేస్తామన్నారు. త్వరలోనే వినియోగంలోకి తీసుకొస్తాం. గూడూరు ఏరియా ఆస్పత్రిని జిల్లా ఆస్పత్రిగాచేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం.

నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలి : జోగి శివకుమార్, సిపిఎం

ఆస్పత్రి నూతన భవనాలను త్వరితగతిన పూర్తిచేసి పేదలకు అందుబాటులోకి తీసుకురావాలి. ఈ మేరకు గుత్తేదారునిపై ఒత్తిడి తీసుకురావాలి. ఆక్సిజన్ ప్లాంట్‌ను శరవేగంగా మరమ్మతు చేయించి అందుబాటులోకి తీసుకురావాలి.

పార్లమెంట్‌లో ఎంపిల సస్పెన్షన్‌పై... వామపక్షాలు, కాంగ్రెస్ నిరసనలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, యంత్రాంగం

పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యాన్ని ప్రశ్నించినందుకు 146మంది ఎంపీలపై సస్పెన్షన్ విధించడాన్ని నిరసిస్తూ 'ఇండియా వేదిక' ఆధ్వర్యంలో శుక్రవారం నిరసనలు హోరెత్తాయి. ఎంపిల సస్పెన్షన్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఎద్దేవా చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు తిరుపతి అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం, సిపిఐ, సమాజ్‌వాది పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, సమాజ్‌వాద్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుసుమకుమారి మాట్లాడుతూ పార్లమెంట్ భద్రతా వైఫల్యంపై ప్రతిపక్షాలు ప్రశ్నించడాన్ని సహించలేక మోదీ ప్రభుత్వం వారిని సస్పెండ్‌చేసిందన్నారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి హిందూత్వవాదంతో, దేవాలయాల పేరు చెప్పి, దేశ సెంటిమెంట్‌ను ఉపయోగించుకుని,

తిరుపతిలో..

కులమతాల మధ్య అల్లర్లు సృష్టించి ఆర్ఎస్ఎస్ వ్యవస్థను తీసుకురావడానికి బిజెపి ప్రయత్నిస్తోందన్నారు. ఎంపిలపై సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు చిన్నం పెంచలయ్య, కె.రాధాక్రిష్ణ, చంద్రశేఖర్‌రెడ్డి, టి.సుబ్రమణ్యం, బుజ్జి, జయచంద్ర, సాయిలక్ష్మి, నరేంద్ర, వేణు పాల్గొన్నారు.

తిరుపతి నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. తిరుపతి జిల్లా అధ్యక్షులు పంట శ్రీనివాసులురెడ్డి, నగర అధ్యక్షులు యార్లపల్లి గోపి నాయకత్వం వహించారు.

గూడూరులో... టవర్‌క్లాక్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిపిఎం నాయకులు బాలసుబ్రమణ్యం, జోగి శివకుమార్, బివి రమణయ్య, ఎస్.సురేష్, ఎ.ప్రసాద్, సిహెచ్ ప్రభాకర్, ఎస్‌కె కాలేషా పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో.. అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బత్తెయ్యనాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ అధికారాన్ని అడ్డుపెట్టుకుని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తోందన్నారు.

బిఎన్ కండ్రిగలో.. సిపిఎం సత్యవేడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి జనార్ధన్, సిపిఐ నాయకులు కత్తి ధర్మయ్య ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల ర్యాలీ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పాత కార్యాలయం నుంచి నాలుగు కాళ్ల మండపం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, సిఐటి నాయకులు టి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వీరి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి అధికారంలో వచ్చిన తర్వాత విస్మరించడం దారుణమన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులతో ప్రభుత్వం ఆటలాడుతుందని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని, వారి ద్వారా వెట్టిచాకిరీ చేయించుకోవడం అన్యాయమని పేర్కొన్నారు. వీరి సమ్మెకు తమ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్చలు జరిపి వీరి సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మాజీ ఎంఎల్‌సి మద్దతు

సిఐటియు నగర నాయకులు వేణు, ఎస్ ఎస్ ఏ యూనియన్ నేతలు మాధవయ్య, వాసవి, మోహన్, ధనపాల్, జనార్ధన్, లలిత, ప్రసాద్, ప్రశాంత్, శివ, వేణు,రమణ,నవీన్ పాల్గొన్నారు. ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్, ఉపాధ్యాయ వాణి సంపాదకులు గాజుల నాగేశ్వరరావు సంఘీభావం ప్రకటించారు.

నమ్మినందుకు...నడిరోడ్డుపై..!

అంగన్‌వాడీల రాస్తారోకో, అరెస్టు

ప్రజాశక్తి - యంత్రాంగం

నాయుడుపేట అంబేద్కర్ బొమ్మనుంచి అమరావతి సెంటర్ వరకూ ర్యాలీచేపట్టి అనంతరం రాస్తారోకో నిర్వహించారు. ప్రాజెక్టు కార్యదర్శి నెలవల శ్యామలమ్మ, సిఐటియు నాయకులు చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 11 రోజులుగా విధులు బహిష్కరించి సమ్మె చేపడుతున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదన్నారు. సమస్య పరిష్కరించని పక్షంలో ఈనెల 25 నుంచి పది వామపక్ష పార్టీలు ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతున్నాయని హెచ్చరించారు. రాస్తారోకో సందర్భంగా వాహనాలు భారీగా నిలిచిపోవడంతో పోలీసులు రంగప్రవేశంచేసి నాయకులను అరెస్టు చేశారు. సిఐటియు జిల్లా నాయకులు శివకవి ముకుంద, చాపల వెంకటేశ్వర్లు, ఎన్.శ్యామలమ్మ, ఐద్వా నాయకురాలు చేజర్ల చంద్రకళను బలవంతంగా ఈడ్చుకెళ్లి జీపులో ఎక్కించి పోలీసు స్టేషన్ తరలించే ప్రయత్నం చేయగా అంగన్‌వాడీ కార్యకర్తలు అడ్డుకున్నారు. దీంతో సొంతపూచీకత్తుపై విడుదల చేశారు.

- పుత్తూరులో సిఐటియు నాయకులు ఆర్.వెంకటేష్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు రాస్తారోకో నిర్వహించారు. మునికుమారి, రాధ, ధనమ్మ, పద్మజ, అన్నపూర్ణ, మోహన్‌లక్ష్మి, హైమావతి, గంగులమ్మ పాల్గొన్నారు. వాహనాలు భారీగా నిలిచిపోవడంతో పోలీసులు రాస్తారోకోను చెదరగొట్టే ప్రయత్నం చేయడంతో కొంతసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది.
- పిచ్చాటూరులో ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలకు యుటిఎఫ్ ఉపాధ్యాయ బృందం సంఘీభావం ప్రకటించింది. నరేష్‌కుమార్ మాట్లాడుతూ పల్లెల్లో విద్యార్థులు అంచెలంచెలుగా ఎదిగి యూనివర్సిటీ స్థాయిలో చదువుతున్నారంటే అంగన్‌వాడీలే కారణమన్నారు. సిఐటియు నాయకులు నాగరాజు, రామచంద్రారెడ్డి, యూనియన్ నాయకులు శ్రీవాణి, పూర్ణమ్మ,కల్యాణి పాల్గొన్నారు.

నాయుడుపేటలో అరెస్టులు

- శ్రీకాళహస్తి ఎపి సీడ్స్ సర్కిల్ పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఎంత బెదిరించినా తగ్గేదేలే అంటూ రెట్టించిన ఉత్సాహంతో నిరసన తెలిపారు. ఓ అన్నగా జగనన్నను నమ్మినందుకు అందరినీ నడిరోడ్డులో నిలబెట్టారన్నారు. సిఐటియు నాయకులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, గంధం మణి, వేణు, రేవతి, పుష్ప, సౌజన్య, ఐఎఫ్‌టియు నాయకులు భారతి, సక్కుభాయమ్మ పాల్గొన్నారు.
- గూడూరు టౌన్‌లో దీక్షా శిబిరం వద్ద సిఐటియు ఆటో కార్మిక సంఘం వెయ్యి రూపాయలు, ఆశా వర్కర్లు 1500 ఆర్థిక సాయాన్ని అంగన్‌వాడీ అధ్యక్షురాలు ఎ.ఇంద్రావతికి అందజేశారు. కాంగ్రెస్, జనసేన నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, రైతుసంఘం నాయకులు జోగి శివకుమార్, ఆటో సంఘం నాయకులు బి.రమేష్, బి.చంద్రయ్య, గుర్రం రమణయ్య, సెక్టార్ లీడర్లు అరుణ, లక్ష్మి పాల్గొన్నారు.
- కోటలో అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయం నుండి బజారు వరకు ర్యాలీ చేపట్టారు. కోట, వాకాడు, చిట్టమూరు మండలాల అంగన్‌వాడీలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మండల అధ్యక్షురాలు పద్మలీలమ్మ, సరోజినీ పాల్గొన్నారు.

రేణిగుంటలో..అంబేద్కర్ విగ్రహం సర్కిల్‌పై రాస్తారోకో నిర్వహించారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వాణిశ్రీ, ఐఎఫ్‌టియు నాయకురాలు అరుణమ్మ, సిఐటియు మండల కార్యదర్శి కె.హరినాథ్, ఒ.వెంకటరమణలు నాయకత్వం వహించారు. వాణిశ్రీ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం 26వేలివ్వాలని డిమాండ్‌చేశారు. ముఖ్యమంత్రి ఎన్నికల వాగ్దానం తప్పడం వల్లనే అంగన్‌వాడీ కార్యకర్తలు రోడ్డుపైకి వచ్చారన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ప్రాజెక్టు అధ్యక్షురాలు ధనమ్మ, ఐ ఎఫ్ టి యు కార్యదర్శి రాధా పాల్గొన్నారు.

- తిరుపతి టౌన్‌లో.. తిరుపతి పాత మున్సిపల్ కార్యాలయం ముందు రాజీవ్‌గాంధీ సర్కిల్ దగ్గర అంగన్‌వాడీలు రాస్తారోకో నిర్వహించారు. మాజీ ఎంఎల్‌సి కత్తి నరసింహారెడ్డి, గంట మోహన్ మద్దతు ప్రకటించారు. సిఐటియు నగర నాయకులు టి.సుబ్రమణ్యం, వేణుగోపాల్, బుజ్జి, తంజావూరు మురళి పాల్గొన్నారు. ఫుడ్ కమిషన్ ఛైర్మన్ చిత్త విజయ్ ప్రతాప్ రెడ్డి అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మల పట్ల నోరు జాగ్రత్తగా పెట్టుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రంలో ఎక్కడా తిరగనీకుండా చేస్తామని హెచ్చరించారు. అంగన్‌వాడీ నాయకులు నాగరాజమ్మ, అరుణ, గోమతి, గీత, రాజేశ్వరి పాల్గొన్నారు.
- వెంకటగిరిలోకాంగ్రెస్ నాయకులు మద్దతు ప్రకటించారు. సిఐటియు నాయకులు వడ్డిపల్లిచెంగయ్య, వెంకటగిరి ప్రాజెక్టు అధ్యక్షులు ఎ.మంజుల, మండల అధ్యక్షులు సుభాషిణి, ఐఎఫ్‌టియు అధ్యక్ష కార్యదర్శులు ముమ్ములాబేగం, లక్ష్మీప్రసన్న నాయకత్వం వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పంట శ్రీనివాసులురెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పూల చంద్రశేఖర్ సంఘీభావం ప్రకటించారు.

చంద్రగిరిలో పోలేరమ్మ వేషధారణలో..

పుత్తూరులో 'సోది' చెబుతూ..

'గుండె'ల నిండా 'బాధ'తో..

సమ్మె శిబిరాల్లో 'సాంస్కృతిక' పోరు
సోదెమ్మ, పోలేరమ్మ వేషధారణలో నిరసనలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

అంగన్‌వాడీల సమ్మె నేటికి 12వ రోజు.. మొక్కవోని దీక్షతో ఎక్కడా తగ్గేదేలే అన్న రీతిన అంగన్‌వాడీ ఆడబిడ్డలు కుటుంబాలను వదిలి సమ్మె శిబిరాల్లో డిమాండ్ల పరిష్కారానికి పట్టు బిగిస్తున్నారు.. ప్రభుత్వం దిగిరాకపోతే ఆ ప్రభుత్వాన్నే దింపేసే సత్తా తమకుందని హెచ్చరిస్తున్నారు. సమ్మె ప్రారంభించిన రోజు నుంచి ఒక్కోరోజు ఒక్కో రీతిన వినూత్నంగా 'గుండెలోన రగిలిన బాధ'ను ఉపన్యాసాల్లో చెప్పడమే కాదు, సాంస్కృతిక కళారూపాల్లోనూ ప్రదర్శిస్తున్నారు.. ఆటపాట, డ్యాన్సులు, కోలాటాలతో శిబిరాలు హోరెత్తుతున్నాయి.

తిరుపతి జిల్లాలో 12 అంగన్‌వాడీ ప్రాజెక్టుల్లో 4,880 మంది వర్కర్స్, హెల్పర్స్ పనిచేస్తున్నారు. సూళ్లూరుపేట శిబిరంలో ప్రజానాట్యమండలి పాటలు పాడుతూ డ్యాన్స్‌లు వేశారు. రేణిగుంట సెంటర్‌లో సంక్రాంతి నేపథ్యంలో 'గొబ్బిమ్మ'లు తట్టారు. పిచ్చాటూరులో 'ఈలలు' వేశారు. తిరుపతి ఆర్డీవో కార్యాలయం వద్ద జగన్ మాస్క్‌లు ధరించి 'ఇంత జీతం పెంచడయ్యో' అంటూ పళ్లాలు పట్టుకుని పాటలు పాడారు. పుత్తూరు, చంద్రగిరి ప్రాజెక్టు పరిధిలో పోలేరమ్మకు పూనకం పూని డిమాండ్లు చెప్పుకున్నారు. వెంకటగిరిలో కోకో ఆట ఆడారు. పుత్తూరులో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. పుత్తూరులో సోది చెబుతూ అంగన్‌వాడీల బాధలను వివరించుకుంటూ కాలక్షేపం చేశారు. అన్నిచోట్ల అంగన్‌వాడీ మహిళలు పాటలు నేర్చుకుని పాడుకుంటూ సమ్మెను నిరవధికంగా కొనసాగిస్తున్నారు.

నేడు వైకుంఠ ఏకాదశి

ప్రజాశక్తి - తిరుమల

శ్రీవారి ఆలయంలో శనివారం వైకుంఠ ఏకాదశి, ఆదివారం వైకుంఠ ద్వాదశి సందర్భంగా భక్తులతో పోటెత్తింది. శుక్రవారం మధ్యాహ్నం నుంచి తిరుపతిలో తొమ్మిది ప్రాంతాల్లో వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ ప్రారంభించారు. 23నుంచి జనవరి 1వ తేదీ వరకు పది రోజుల పాటు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు టిటిడి ఏర్పాట్లు చేపట్టింది. శుక్రవారం నుంచి ఆదివారం వరకు, డిసెంబర్ 31న, జనవరి 1 తేదీల్లో శ్రీవారి ఆలయంలో కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవ సేవలను టిటిడి రద్దుచేసింది. సహస్ర దీపాలంకార సేవను ఏకాంతంగా నిర్వహిస్తారు. పది రోజుల పాటు ఇతర ఆర్జిత సేవలను ఏకాంతంగా చేస్తారు. గతంలో వలెనే ఈ ఏడాదీ స్వయంగా వచ్చే ప్రోటోకాల్ విఐపిలకు, కుటుంబసభ్యులకు పరిమిత సంఖ్యలో మాత్రమే బ్రేక్ దర్శనం కల్పించనున్నారు. పది రోజు పాటు సిఫార్సు లేఖలు స్వీకరించబోమని టిటిడి పేర్కొంది.

వైకుంఠ ద్వార దర్శనానికి పెరిగిన రద్దీ

తిరుమల వైకుంఠ ద్వార దర్శనానికి భక్తులు భారీగా చేరుకున్నారు .శ్రీవారి సర్వదర్శనానికి పరిమిత సంఖ్యలో భక్తులను అనుమతిస్తున్నారు. శనివారం రోజున వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తుండటంతో ఇప్పటికే వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2, నారాయణ గిరి షెడ్లు నిండిపోయాయి. క్యూలైన్ నారాయణగిరి అతిథి గృహం వరకు చేరుకుంది. దీంతో వైకుంఠద్వార దర్శనానికి ఇబ్బంది కలుగుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే టోకెన్లు లేని వారిని దర్శనానికి అనుమతించడం లేదు. ఇప్పటికే రూ.300 ప్రత్యేక దర్శనం టికెట్లను టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేసి విక్రయించేసింది.

సమన్వయంతో సేవలందించండి : జేఈవో

తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 23 నుంచి జనవరి ఒకటో తేదీ వరకు పది రోజులపాటు వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి సమన్వయంతో భక్తులకు సేవలు అందించాలని డెప్యుటేషన్ సిబ్బందికి టీటీడీ జేఈవో వీరబ్రహ్మం సూచించారు. తిరుమల వైభోత్సవ మండపంలో గురువారం సాయంత్రం డెప్యుటేషన్ సిబ్బందితో జేఈవో సమావేశం నిర్వహించారు. జేఈవో మాట్లాడుతూ ఈ విశేష ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అనుసరించిన ప్రణాళికను తెలియజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని పర్యవేక్షక అధికారులకు సూచించారు. తిరుమలలో స్థానికుల కోసం ఏర్పాటు చేసిన కౌంటర్లో వారి ఆధార్ కార్డులో తిరుమల అడ్రసును పరిశీలించిన అనంతరం ఉచితంగా సర్వదర్శనం టోకెన్లు జారీ చేస్తామన్నారు.

'సాగు'త్సాహం.. 'రెట్టింపు'

ముమ్మరంగా వరినాట్లు
చురుగ్గా వ్యవసాయ పనులు
కూలీలు దొరక్క ఇక్కట్లు

ప్రజాశక్తి - రామచంద్రాపురం

కరువు నేల పచ్చదనం పరుచుకుంటోంది. ఇటీవల మిచౌంగ్ తుపాను ప్రభావంతో భూగర్భజలాలు విస్తారంగా ఉబికి రావడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చెరువులు, కుంటలు పొంగి పొర్లుతుండడంతో నీటి సౌకర్యం లేని పొలాల్లోనూ వరి నాట్లు వేసేందుకు రైతన్నలు సమాయత్తం అవుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి వరి సాగు చేస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. బియ్యం ధరలకు రెక్కలు రావడంతో కనీసం ఇంట్లో భోజనానికైనా వస్తుందన్న ఆశతో ఉన్నారు. అయితే వ్యవసాయ పనుల స్థాయిలో కూలీలు దొరక్కపోవడంతో కొంత ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రామచంద్రాపురం మండలంలో ఎటుచూసినా పచ్చదనం పరచుకున్న పొలాల్లో కూలీలు వ్యవసాయ పనుల్లో మమేకమై కనిపిస్తున్నారు.

ఇటీవల వర్షాలు కురిసి ఆగిపోవడంతో పంట పొలాలలో వర్షపు నీరు నిండిపోవడంతో రైతన్నలు వరినారు కోసం అడుసులు దున్ని వరి ధాన్యాలను చల్లి వరినారు సిద్ధం చేసుకున్నారు. అనంతరం పొలాన్ని అడుసు దున్నడం కోసం కాడెద్దులతో మడకల దున్ని, అడుసుతో చక్కగా గెనాలు ఏర్పాటు చేసుకున్నారు. వ్యవసాయ పనులు చేసేందుకు కూలీలు దొరక్క రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొలంలో అడుసు బాగా కుల్లడం కోసం ఆకులు, పాడి ఎరువు వేసి, అనంతరం చెక్కతో చదును చేసి వరి పంటను సేంద్రీయ వ్యవసాయం ద్వారా వరి నాట్లు నాటేందుకు సన్నద్ధం చేస్తున్నారు.

మండలంలో రైతన్నలు కొంతమంది వరి సాగును డ్రమ్ సీడర్ ద్వారా, వరి నారుతో మరి కొంతమంది వరినాట్లు వేస్తున్నారు. గత ఏడాది రబీ సీజన్లో 775 ఎకరాలు సాగు చేశారు. ఈ ఏడాది రబీ సీజన్లో 1300 ఎకరాలు సాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. గ్రామాలలో మహిళలు వరి నాట్లు నాటేటప్పుడు కష్టం తెలియకుండా ఉండేందుకు జానపద గేయాలు పాడుతూ...... ఉల్లాసంగా...... ఉత్సాహంగా నడుము వంచి వరి నాట్లు నాటుతున్నారు.

మక్కువ చూపుతున్నారు : స్రవంతి, వ్యవసాయ అధికారిణి

ఈ ఏడాది రబీ సీజన్లో రైతులు ఎక్కువమంది వరి సాగుచేసేందుకు ముందుకొస్తున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది వరి పంట సాగు దాదాపు 400 ఎకరాలు ఎక్కువగా ఉంది. రైతులకు వరి పంట చీడ, పురుగు నివారణకు ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తాం.

వరి పంటే ప్రాణాదారం : ఎద్దుల ఇరగమరెడ్డి, బీరమాకుల కండ్రిగ



మార్కెట్లో బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో వరి పంట సాగే ప్రాణదారంగా ఉంటుంది. మార్కెట్లో బియ్యం కొనలేక వరి పంటను పండించుకుంటే తినడానికి తిండికి కొరత ఉండదు. గత నాలుగు సంవత్సరాలుగా వరి సాగు చేయలేదు. ఈ ఎడాది ఐదు ఎకరాల సాగు చేస్తున్నాను.

ఉపాధి హామీని అనుసంధానం చేయాలి : వై.చంద్రారెడ్డి, నూతుగుంటపల్లి



ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తే రైతులకు మంచి జరుగుతుంది. రబీ సీజన్లో వరి పంట సాగు చేయడానికి పొలంలో అడుసు దున్నడానికి, గెనాలు పెట్టడానికి, వరి నారు పెరక డానికి కూలీలు దొరక్క చాలా ఇబ్బందిగా ఉంది.

రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక పోటీలకు ఎంపికైన తడ విద్యార్థులు

విద్యా వైజ్ఞానిక ప్రదర్శన లో తడ విద్యార్థినులు రాష్ట్ర స్థాయికి ఎంపిక

ప్రజాశక్తి - తడ: శ్రీ కాళహస్తి లో వున్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో తడ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్న మాంబట్టు విద్యార్థు లు ఎం శ్రావ్య , యన్ వర్షిత తయారు చేసిన సైన్స్ ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయికి ఎంపిక అయింది. ఎంపికైన విద్యార్థినిలు ఇద్దరికి తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కే .శేఖర్ ప్రశంసాపత్రం అందించారు. ఈ విద్యార్థినులు ఈనెల 28 ,29 దినాల్లో కడపలో జరిగే రాష్ట్రస్థాయి విద్య , వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారని పాఠశాల హెచ్ఎం హెచ్‌డి ఫణివేణి, సైన్స్ ఉపాధ్యాయులు జయరాములు, వహీద, హసీనా తెలిపారు.

కార్మికులు కలిసికట్టుగా పోరాడాలి

సిఐటియు నాయకుల పిలుపు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: కాంట్రాక్టర్లు, లేబర్ అధికారుల అలసత్వం వల్లే లేబరు వివాదాలు పరిష్కారంలో న్యాయం పొందడంలో విపరీతమైన జాప్యం జరుగుతోందని దీనిపై కార్మికులు కలిసి కట్టుగా పోరాడాలని స్వర్ణ టోల్వే వర్కర్స్ అండ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు పిలుపు నిచ్చారు. సిఐటియు అనుబంధ సంస్థ స్వర్ణ టోల్వే వర్కర్స్ అండ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సమావేశం సిఐటియు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు గౌరవ అధ్యక్షులు కె. సాంబశివయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీసు చేస్తున్న లాయర్లను కేసులు వాదించడానికి పెట్టుకున్న కారణంగా మేనేజ్‌మెంటుకు కార్మికులకు, కార్మిక సంఘాల మధ్య సమన్వయం లోపిస్తోందన్నారు. లాయర్లు సామరస్యంగా సమస్యను పరిష్కరించరని, వారి చాతుర్యంతో కేసును తప్పుదోవ పట్టిస్తారని, ఈ కారణంగా చిన్న సమస్యను సైతం జఠిలం అవుతోందన్నారు. కార్మికులు పైకం వెచ్చించి కేసులు వాదించడానికి లాయర్లను నియమించుకునే స్తోమత లేదన్నారు. దీనిపై కార్మికులు కలిసికట్టుగా పోరాడాలన్నారు. ఈ సమావేశంలో స్వర్ణా టోల్వే కార్మిక సంఘం అధ్యక్షులు శివశంకర్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మునిరాజ, సిఐటియు బి.పద్మనాభయ్య, నాయకులు గోవర్ధన్, రవి, కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్ హాలు నిర్మాణం ప్రారంభం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్ హాలు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంత్రి రోజా

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులోని సమా వేశ మందిరం పున రుద్ధరణకు ఆంధ్రప్రదే శ్ ప్రభుత్వ పర్యాటక యువజన సాంస్కృతిక, క్రీడా శాఖ మంత్రి ఆర్‌కె రోజా ఆర్థిక సాయం అందిం చా రు. చాలా ఏళ్ల క్రితం నిర్మించిన సమావేశ భవనంకు పగుళ్లు రావటంతో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు జి. శ్రీనివాసులు రెడ్డి మంత్రికి సమస్యను వివరించారు. మంత్రి తమ రోజా ఛారిటబుల్ ట్రస్ట్' ద్వారా దాదాపు 12 లక్షల రూపాయలు ఇవ్వడానికి స్పందించారు. మంత్రి రోజా ఎస్ ఆర్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శుక్రవారం విచ్చేసి సమావేశ మందిర పునరుద్ధరణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చేరే పేద విద్యార్థుల అభివృద్ధికి అధ్యాపకులు కృషి చేయులని పిలుపు నిచ్చారు. కళాశాలకు మంత్రి చేస్తున్న సేవలకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి, అధ్యాపకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మున్సిపల్ ఛైర్మన్ ఆనంగి వారి, వైస్ ఛైర్మన్లు జయప్రకాశ్, శంకర్, పురప్రముఖులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

స్వర్ణముఖిలో గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి-పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని చిల్లకూరు గ్రామం వద్ద పాలెంవద్ద స్వర్ణముఖిలో శుక్రవారం గుర్తు తెలియని మృతదేహం నీటి ప్రవాహానికి కొట్టుకొని వస్తున్నట్లు స్థానికులు గుర్తించి, పెళ్లకూరు మండలం ఎస్ఐ శ్రీకాంత్ కు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీశారు. మృతుని వయసు సుమారు 37 సంవత్సరాలు ఉండవచ్చని, మృతదేహం గుర్తు తెలియని విధంగా ఉందని తెలిపారు. అతను ప్రమాద వశాత్తు జారిపడ్డాడా? లేదా ఇంకేమైనా కారణమా? దర్యాప్తులో తెలుస్తుందన్నారు. చిల్లకూరు విఆర్ఓ వంశీ ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

16 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

అటవీ అధికారులకు పట్టుబడ్డ ఎర్రచందనం దుంగలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): వాహనాలను తనిఖీ చేస్తుండగా అక్రమంగా తరలి స్తున్న 16 ఎర్రచందనం వాహనాలు పట్టుబడ్డాయని అటవీ అధికారులు తెలిపారు. అటవీ అధికారుల కథనం మేరకు.. తిరుపతి అటవీ నిఘా విభాగం డిఎఫ్ఓ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం శేషాచల అటవీ ప్రాంత పరిధిలోని ఎలమంద వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా మారుతి స్విఫ్ట్ కారులో, మరి కొన్ని వాహానాల్లో వున్న వారు కారు విడిచి పారిపోయారు, కారును పరిశీలించ గా అందులో 16 ఎర్రచందనం దుంగలను గుర్తించామని స్క్వాడ్ డిఎఫ్ఓ తెలిపారు. గురువారం రాత్రి నుండి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందంలోని ఎఫ్ఎస్ఓ వెంకటేశ్వర్లు, ఎఫ్‌బిఓలు రమణమూర్తి, కొండన్, చంద్రబాబు, అసిస్టెంట్ బీట్ అధికారి ప్రసాద్‌కుమార్, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది మునస్వామి, భార్గవ్, దర్యపడం ఈ తనిఖీల్లో పాల్గొన్నారన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

యస్వీయూలో ఏపి పిజి, ఏపి ఐసెట్స్-2023 స్పాట్ అడ్మిషన్స్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో స్పాట్ అడ్మిషన్ల ద్వారా పిజి (ఎంఎ, ఎంయస్సీ, ఎంకాం) ఐ సెట్ (యంబిఏ, ఎంసిఏ)లో అడ్మిషన్లకు ఉన్నత విద్యామండలి మరో అవకాశం కల్పించినట్లు డిఓఏ డైరెక్టర్ ఆచార్య మురళీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. యస్వీయూలోని వివిధ కళాశాలల్లో కొన్ని శాఖల్లో వున్న ఖాళీ సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేస్తామని తెలిపారు. ఈనెల 23 న ఖాళీలను వెబ్‌సైటులో చూడవచ్చని, ఈ నెల 26వ తేదీ నుండి 29వ తేదీ లోపు పీజీ సెట్ సర్టిఫికేట్ వెరిఫికేషన్, స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. 26, 27వ తేదీల్లో ఐసెట్ సర్టిఫికేషన్ వెరిఫికేషన్, స్పాట్ అడ్మిషన్స్ జరుగుతాయని డిఓఏ డైరెక్టర్ తెలిపారు. ఈ తేదీలలో ఇప్పటి వరకు సీట్లు పొందని విద్యార్థులు డిఓఏ కార్యాలయంలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో రిపోర్టు చేయవచ్చని తెలిపారు. పిజి సెట్లో , ఐ సెట్లో ర్యాంకు పొందిన విద్యార్థులు మాత్రమే స్పాట్ అడ్మిషన్లకు అర్హులని, రెండు ఫేజ్ లలో పిజి , ఐ సెట్ లో గతంలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు అనర్హులని, స్పాట్ అడ్మిషన్ల ద్వారా చేరిన వారికి ఫీ రీయింబర్స్ మెంట్ సౌకర్యం వర్తించదని, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు ఈ అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. మరిన్ని వివరాలను ఖాళీలను ఎస్‌వి యూనివర్సిటీ.ఇడియు.ఇన్/ డిఓఏ/ వెబ్ సైట్ ద్వారా పొందవచ్చన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డు పరిధి రూ.25 లక్షలకు పెంపు

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : ఆరోగ్యశ్రీ కార్డు పరిధి రూ.25 లక్షలకు పెంచారని వైసిపి నాయకులు పేర్కొన్నారు. మండలంలోని పాలకొండ సత్రం పంచాయతీ సచివాలయ పరిధిలో ఆ గ్రామ సర్పంచ్ అధ్యక్షతన మండల పరిషత్ ఇన్చార్జి అధికారిని వంట విజయలక్ష్మి శుక్రవారం ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేశారు. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ లో వైసీపీ మండల కన్వీనర్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల పాలిట పక్షిపాతి ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడమే కాక వారి ఆరోగ్యం దృష్ట్యా మెరుగైన సేవల కల్పనకు ఆరోగ్యశ్రీని కార్డు ద్వారా 25 లక్షలు వరకు వైద్యం చేయించుకోవచ్చని ఇది పేద ప్రజలకు ఓ వరమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు శివారెడ్డి, తిరుమల, రాజేంద్ర, వైద్య అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేరువ కావాలి

టిఎన్ఎస్ఎఫ్ నాయకులకు లోకేష్ సూచన

లోకేష్‌తో శ్రీరాం ప్రసాదం

ప్రజాశక్తి - క్యాంపస్, తిరుపతి(మంగళం): టిఎన్ఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులకు చేరువ కావా లని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు సూచించారు. యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా తిరుపతి జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కొట్టే హేమంత్ మర్యాద పూర్వకంగా లోకేష్‌ను కలిసి శ్రీవారి ప్రసా దాలను అందించారు. ఈ కార్యక్రమంలో లోకేష్ మాట్లాడుతూ విద్యార్థుల జీవి తాలతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పై ఉద్యమించాలని ప్రతి విద్యార్థిని మెలుకొలపాలని రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక నిర్ణయాలను టిడిపి, జనసేన ప్రభుత్వం ఏర్పడ్డాక రద్దు చేస్తామని చెప్పారన్నారు. ప్రతి విద్యార్థులు టిడిపికే ఓటు వేసేలా చైతన్య పరచాలని సూచించారు.

మద్యం అక్రమ రవాణా వాహనం జప్తు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: కర్ణాటక మద్యం అక్రమంగా రవాణా చేస్తూ శ్రీకాళహస్తి సెబ్ అధికారులకు పట్టుబడ్డ ఓ వాహనాన్ని శుక్రవారం ఆ శాఖాధికారులు జప్తు చేశారు. శ్రీకాళహస్తి సెబ్ సీఐ శ్రీనివాస రెడ్డి కథనం మేరకు.. 2021 నవంబరు 10వ తేదీన శ్రీకాళహస్తి-పిచ్చాటూరు మార్గం బైపాలెంకండ్రిగ వద్ద కర్ణాటక నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్న హుందాయ్ శాంత్రో కారును శ్రీకాళహస్తి సెబ్ అధికారులు పట్టుకున్నారు. అయితే ఆ కారు యజమాని ఇచ్చిన గడువులోపు సరైన ఆధారాలు చూపకపోవడంతో జప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. సెబ్ అధికారుల దాడుల్లో పట్టుబడ్డ వాహనాలకు ఆయా వాహనాల యజమానులు వారం రోజుల్లోపు సరైన ఆధారాలు చూపుకుంటే జప్తు చేసే అధికారం సెబ్ కు ఉంటుందని స్పష్టం చేశారు.

నేషనల్ కమ్యూమర్ సెలబ్రేషన్స్ పోటీల్లో ఓర్వేడు విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి - ఓర్వేడు: ఏర్పేడు మండలం మేర్లపాక గ్రామానికి చెందిన కె. ధాత్రి శ్రీకాళహస్తి కాసా గార్డెన్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. మంగళవారం నిర్వహించిన నేషనల్ కన్స్యూమర్ 2023 సెలబ్రేషన్స్ కాంపిటేషన్ పోటీల్లో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతిని గెలుపొందింది. బహుమతి పొందిన ధాత్రిని కాలేజీ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, పలువురు ప్రశంసించారు. ధాత్రి మేర్లపాక సర్పంచ్ కే గంగాధర్ కుమార్తె కావడం విశేషం. మేర్లపాక గ్రామస్తులు అందరూ గ్రామం కీర్తిని జిల్లా స్థాయిలో నిలిపిందని అభినందనలు తెలిపారు.

వైకుంఠ ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రేణిగుంట మండలం పరిధిలోని విశ్వతవంతంలోని సంతాన సంపద వేంకటేశ్వర స్వామి ఆలయంలో రెండు రోజుల పాటు వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాటు చేసినట్లు ఆలయ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. ఆలయంలో 11వ వైకుంఠ ఏకాదశి నిర్వహిస్తున్న సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా పలు కరాల పుష్పాలతో అందంగా అలంకరించామన్నారు. శనివారం ఉదయం 6 నుండి ఆదివారం రాత్రి 8 గంటల వరకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించామన్నారు. ఈ రెండు రోజుల పాటు భక్తులు స్వామిని వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవచ్చన్నారు. భక్తులు విచ్చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

మహిళా వర్సిటీలో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

అంతర్జాతీయ సదస్సును ప్రారంభిస్తున్న అతిథులు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలోని బయోటెక్నాలజీ, అప్లైడ్ మైక్రో బయాలజీ సంయుక్త ఆధ్వర్యంలో "బయోటెక్ - మైక్రోకాన్ స్థిరమైన భవిష్యత్తును నిర్మించడం?" అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విసి ఆచార్య డి భారతి, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ రజిని, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య ఆర్.రామమూర్తి, విక్రమ సింహపురి యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ఆచార్య జి రాజారామిరెడ్డి, ఏపీఎస్ సిహెచ్ ఉపాధ్యక్షులు ఆచార్య పి ఉమామహేశ్వరిదేవి హాజర య్యారు. చెన్నై ఫెర్టిలిటీ అండ్ రీసెర్చ్ సెంటర్, ఛైర్మన్ డాక్టర్ విఎం థామస్ ఐవిఎఫ్, క్లినికల్ ఎంబ్రియాలజీ గురించి తెలిపారు. ఆచార్య శ్రీనివాస్ పెంట్యాల న్యూయార్క్, తక్కువ సమయంలో వ్యాధిని ఎలా కనిపెట్టాలో కిట్ పద్ధతి ని కనుకున్నారని వెల్లడించారు. మల్టీడిసిప్లినరీ కాన్ఫరెన్స్ విద్యావేత్తలు, పరిశోధకులు, శాస్త్రవేత్తలు, అనువర్తిత శాస్త్రాలు, మానవీయ శాస్త్రాల వివిధ రంగాల నిష్ణాతులను కలిపేందుకు ఉద్దేశించ బడిందన్నారు. ఈ సమావేశం రచయిత ప్రతినిధులు, పాల్గొనేవారికి జాతీయ , అంతర్జాతీయ ఈ సదస్సు కాశాలను సృష్టించే ఒక బలమైన వేదికగా పని చేస్తుందని తెలిపారు. విశ్వవిద్యాలయం సంస్థలతో నెట్‌వర్కింగ్ సులభతరం చేయడానికి ఇది అందుబాటులో వచ్చిం దని, అయితే సమకాలీన ధోరణులకు అనుగుణంగా వివిధ రంగాలలో ప్రాథమిక శాస్త్రీయ పరిశోధన గాఢమైన ప్రాముఖ్యత గురించి మరింత అవగాహన పెంచుకోవడానికి ప్రయత్నం సాగిందన్నారు. ఈ కార్య క్రమంలో కన్వీనర్ ప్రొఫెసర్ కె-కన్వీనర్లుగా ప్రొఫెసర్ ఆర్.ఉష, ప్రొఫెసర్ పి సువర్ణలత దేవి, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంచాలి

విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న ఎమ్మెల్యే మధుసూదనరెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంచాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం తిరుపతి జిల్లా విద్య వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిన సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థు లు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచిస్తే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చున్నారు. దేశ కీర్తిని ప్రపంచానికి చాటవచ్చు న్నారు. ఈ ప్రదర్శన జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని మొత్తం 34 మండలాల నుంచి 102 ప్రదర్శనలు, మూడు కేటగిరీ లలో (వ్యక్తిగత, గ్రూపు, టీచర్స్ విభాగంలో) ప్రదర్శించారు. జిల్లా విద్యాశాఖ అధికారి వి శేఖర్ మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకొని పెద్ద స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు రూపొందించిన పాజెక్టులను చూసి ఆశ్చర్యపోయానన్నారు. భవిష్యత్తులో ఆవిష్కరణలకు యత్నించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మండల విద్యాశాఖ అధికారులు అంజలి బాలయ్య, భువనేశ్వరి, జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్, సైన్స్ కో-ఆర్డినేటర్ సుబ్రమణ్య శర్మ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా నుంచి ఎంపికైన 9 మందిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. వీరు కడప నగరంలో సెయింట్ జోసఫ్ జోనల్ కాలేజీ లో ఈనెల 28, 29 తేదీల్లో నిర్వహించే పోటీలకు అర్హత సాధించారు.

నేడు కాస్ట్ అకౌంటెట్స్‌పై సదస్సు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం వేదికగా శనివారం ఐసిఎంఏఐ తిరుపతి ఛాప్టర్ ఆధ్వర్యంలో మేకిన్ ఇండియాలో భాగంగా యువతను కాస్ట్ అకౌంటెట్స్‌లో చైతన్యం చేయడానికి సదస్సును నిర్వహిస్తున్నట్లు సిఎంఏ తిరుపతి ఛాప్టర్ ఛైర్మన్ డాక్టర్ పార్థసారధి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జార్ఖండ్ గవర్నర్ సిపి రాధాక్రిష్ణన్ పాల్గొంటారన్నారు. సంప్రదాయ అకౌంటింగ్లో టెక్నాలజీ అప్లికేషన్లు, దేశ నిర్మాణంలో అకౌంటెంట్ల పాత్ర వంటి అంశాలపై విపులంగా వివరిస్తారని తెలిపారు. సదస్సులో పలువురు వక్తలు మాట్లాడనున్నారు.

సేంద్రియ , జీవన ఎరువులతో మామిడిలో నాణ్యమైన దిగుబడి

అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఉద్యానాధికారి దశరథ రామి రెడ్డి

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: తవ్వవాండ్లపల్లి బాలాజీ రైతు సంఘం కలెక్షన్ సెంటరులో మామిడిలో సస్యరక్షణ యాజమాన్య పద్ధతు లపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానాధికారి దశరథ రామి రెడ్డి మాట్లాడుతూ నాణ్యత పెంచేందుకు సేంద్రియ ఎరువులు, జీవన ఎరువు లను వాడుకోవాలని, చేపట్టా ల్సిన సరైన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. చినీ నిమ్మ పరిశోధన స్థానం శాస్త్రవేత్త కవిత మాట్లాడుతూ పూత రాక ముందు పొటాషియం నైట్రేట్ 0.10 గ్రాములు, ఆర్కా మాంగో స్పెషల్ - 0.5 గ్రాములు, మోనో క్రాటోఫాస్ కలిపి పిచికారీ చెయ్యా లన్నారు. పూత మొగ్గ దశలో- ఇమిడాక్లో ప్రిడ్ 0.4మీల్లీ లీటర్లు కార్బెండజిమ్-1గ్రాము, వేపనూనె-10000 పిపిఎం -1మిల్లీ లీటర్లు కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానాధికారి శివ కుమారి, వ్యవసాయ అధి కారి ధనలక్ష్మి, వెంచ రా అగ్రి టెక్ కంపెనీ ప్రతి నిధులు, గ్రోమోర్ కంపెనీ ప్రతి నిధులు, రైతు సంఘం ఛైర్మన్ రాజారెడ్డి , జడ్‌పిటి సి మహేంద్ర రెడ్డి, రైతు ప్రతాప్ రెడ్డి, రైతు భరోసా ఇన్‌ఛార్జిలు, మామిడి రైతు సంఘాల నుంచి రైతు సభ్యులు, ఇతర మామిడి రైతులు పాల్గొన్నారు.

రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

గణిత శాస్త్రవేత్త రామానుజన్‌ను నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

యర్రావారిపాలెంలో గణిత దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి -బుచ్చి నాయుడు కండ్రిగ: భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకో వాలని బుచ్చి నాయుడు కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె రమణయ్య పేర్కొ న్నారు. ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన గణిత దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. రామానుజం చిత్ర పటానికి ఆయన పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు గణితంలో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశా ల గణిత ఉపాధ్యా యులు కనక మహా లక్ష్మి, రాధిక, జయమ్మ, విజయ కుమార్ విద్యార్థులు

బిఎన్ కండ్రిగలో ఆకట్టుకున్న గణిత ముగ్గు

పాల్గొ న్నా రు. కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో గణిత అంకెలతో వేసిన రంగుల ముగ్గు ఆకట్టుకుంది. అనంతరం గణిత ఉపాధ్యాయులు సురేష్ బాబు, దేవేంద్ర ఆధ్వర్యంలో వివిధ పోటీలు నిర్వ హించారు.

యర్రావారిపాలెం: మండలంలోని ఏపీ మోడల్ స్కూలులో జాతీయ గణిత దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ బిటి శ్రీదేవి తెలిపారు. భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదివి లెక్కలు నేర్చుకోవాలని ప్రశ్నల రూపంలో జవాబులు తెలుసుకుని గణిత మేధావి రామానుజన్ సిద్ధాంతాలను పాటించి గొప్ప వారు కావాలన్నారు. గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థు లకు క్విజ్ పోటీలు, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కళాశాల ప్రిన్సిపాల్ . రవిప్రసాద్ , వైస్ ప్రిన్సిపాల్ డా.కె. విశ్వక్సేన రెడ్డి రామానుజన్ గురించి వివరించారు. విద్యార్థులకు గణిత శాస్త్రంపై ఆసక్తి కలిగేలా వివిధ రకాల క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 550 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఈడి విభాగ అధ్యాపకులు, కార్యక్రమ కోఆర్డినేటర్ ఎస్.విజయ్ కుమార్, హెచ్ఓడి నీరజ , ఏఓ కొండారెడ్డి , అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి : పట్టణంలోని శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్(జయరామరావు వీధి)లో శుక్రవారం గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణిత శాస్త్రాన్ని సులభ మార్గంలో ఎలా నేర్చుకోవాలో ప్రపంచానికి తెలియజేసిన మేధావుల్లో రామానుజన్ ఒకరంటూ పాఠశాల ఏజీఎం సురేష్ కొనియాడారు. రామానుజం జీవితాన్ని ఆదర్శంగా నేటి తరం విద్యార్థులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్ పాల్గొన్నారు.

పాకాలలో

పాకాల: మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొగరాలలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఆక్స్ఫర్డ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు సుమలత ఆధ్వర్యంలో గణిత ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ పాకాల ప్లాటినం డిస్టిక్ చైర్ పర్సన్ లైన్ జి రామయ్య సహకారంతో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో గణిత శాస్త్రంలో నిష్ణాతులు కావాలని తెలిపారు.

పోటీలో గెలుపొందిన విద్యార్థినికి బహుమతి అందిస్తున్న ప్రిన్సిపాల్

పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి కళాశాల గణిత విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

పంపిణీ చేసిన ట్యాబ్‌లతో విద్యార్థులు

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండ లంలోని కళివెట్టు ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రూపేష్ కుమార్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అను గుణంగా విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించ దలచిన ప్రభుత్వం అను గుణంగా బైజూస్ కంటెంట్ తో ఈ ట్యాబ్ లను అందించిందని విద్యార్థులు జాగ్రత్తగా వినియోగించుకుని ఉపయోగించాలని సూచించారు. బుచ్చినాయుడు కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు కె రమణయ్య ట్యాబ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓజిలిలో విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేస్తున్న జడ్‌పిటిసి రవీందర్‌రాజు

ఓజిలి: జడ్పిటిసి గుంటమడుగు రవీందర్ రాజు చేతుల మీదుగా ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకులు, జడ్పిటిసి గుంటమడుగు రవీందర్ రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు విలువ పథకాలతో పాటు నాడు నేడు కింద ప్రభుత్వ పాఠశాలలు రూపురేఖలు మార్చడమే కాకుండా మెరుగైన విద్యను అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాల గురించి క్షుణ్ణంగా వివరించి వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. జాతీయ గణిత దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుంటమడుగు రామారావు రాజు, మాజీ సర్పంచ్ కొండూరు వెంకట సుబ్బరాజు , పాఠశాల కమిటీ ఛైర్మన్ కొండూరు సునీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటేశ్వర్లు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ రమేష్ పాఠశాల ఉపాధ్యాయులు యు నాగమణి, ఎస్‌కె సర్దార్ బాషా, నరసింహులు, జి చంద్రశేఖర్ , బి మనోజ్ సంజయ్, పొలమ్మ పాల్గొన్నారు.

బాలాయపల్లిలో

బాలాయపల్లి : ఆన్ లైన్ విధానంతో జ్ఞానం మెరుగుపడుతుందని మండల వైసీపీ కన్వీనర్ వెందోటి కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెంగ మాంబపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం విద్యాదీవెన పథకం ద్వారా 8 వతరగ తి విద్యార్థులకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ప్రమాణాల పెంపునకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంత గానో కృషి చేస్తున్నారన్నారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేశారన్నారు. ఇక విద్యార్థులకు కావలసిన దుస్తులు, వాటితో పాటు ట్యాబులు అందించి సాంకేతిక పరిజ్ఞానం పెంపునకు కృషి చేస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బాపనపల్లి వెంకట సుబ్బయ్య, గుండుబోయిన గోపాలయ్య యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం: కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అన్నారు. నగరపాలక సంస్థ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం ప్రత్యేకంగా గ్రీవెన్స్ డే ను కమిషనర్ నిర్వహించారు. ఉద్యోగ సంఘం నాయకులు కమిషనర్ ను కలసి పలు సమస్య లను విన్నవించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. అప్కాస్ లో పనిచేస్తున్న వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని, కార్మికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, పాత అరియార్స్ మంజూరు చేయాలని నాయకులు కోరగా ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. అలాగే కార్మికులకు యూనిఫాం, తదితరాలు ఇవ్వాలని కోరగా వెంటనే మంజూరు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. కార్మికులకు ఇన్సూరెన్స్, ఐడెంటిటీ కార్డులు త్వరగా ఇస్తామని కమిషనర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, యూనియన్ నాయకులు తులసేంద్ర, మదన్ మోహన్, దొరస్వామి, హరి పాల్గొన్నారు.

మంత్రికి ఘన స్వాగతం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్‌కు రేణిగుంట విమానాశ్ర యంలో రాష్ట్ర రవాణా శాఖ సభ్య లు ముత్తంశెట్టి సునీల్ చక్రవర్తి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మధు పాలొన్నారు.

క్షత్రియ అధ్యక్షులకు ఆత్మీయ సన్మానం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ : ఇటీవల వివిధ రంగాలలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన క్షత్రియ పెద్దలకు శుక్రవారం ఆత్మీయ సన్మానం నిర్వహించినట్లు ఎస్టిఆర్ఎఫ్ రీజనల్ కోఆర్డినేటర్, రాయలసీమ రాజుల రాజకీయ చైతన్య వేదిక(ఆర్ ఆర్ ఆర్) వ్యవస్థాపకులు సుకుమార్ రాజు తెలిపారు. స్థానిక న్యూ బాలాజీ కాలనీలోని మేక్ మై బేబీ జీనియస్ స్కూల్ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. తిరుపతి మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ రుద్రరాజు శ్రీదేవికి సన్మానించారు. రాష్ట్రీయ క్షత్రియ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు శివరామరాజు, రాజంపేట టిడిపి పార్లమెంటరీ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్రాజు, తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కే మోహన్ కుమార్ రాజు, అప్స రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు, మంగళం డివిజన్ వైసిపి అధ్యక్షులు శివశంకర్ రాజు, తిరుపతి కొత్త వీధిలోని వెంకటేశ్వర దేవస్థానం అధ్యక్షులు దాసానం ప్రసాద్ రాజు లతోపాటు క్షత్రియ వీర వనితలు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత సంఘ రాజు అశ్విని, తిరుపతి నగర కార్పొరేషన్ కో ఆప్షన్ నెంబర్ శ్రీదేవి, తిరుపతి అసెంబ్లీ బూత్ కమిటీ మేనేజర్ సాయి కుమారి, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్య క్షు రాలు దాసరి రాజు, మురళమ్మ మాజీ రాష్ట్ర చేనేత బోర్డు మెంబర్ వసంత లను ఈ సందర్భంగా సన్మానించినట్లు తెలిపారు.

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE :: TIRUPATI
I.A. No. 130 OF 2023, O.S. No. 33 OF 2023
Between:
E. Ramesh and others ...Petitioners/Plaintiffs
And
E. Nagamma, (Died) and others .
....Respondents/Defendants
NOTICE TO RESPONDEN'S No. 4, 5, AND 6
i) R-4) K. Padma, D/o E. Pullaiah, W/o. K. Subramanyam.
ii) R-5) K. Indhira, D/o E. Pullaiah, W/o K. Subramanyam.
iii) R-6) B. Deepa, D/o E. Pullaiah, W/o. B. Venkatesh.
Nos. 4 to 6 are resident of D. No. 19-5-28C Gandhi puram, R.C. Road Tirupati, Tirupati District.
Take notice that the Petitioners/ Plaintiffs filed the petition in **I.A. No. 130 of 2023** against you in the above suit stands posted to dt. **08-01-2024** for your appearance. Hence your are required to appear before the above court on the aforesaid date on 10.30 a.m. onwards either in person or through an advocate and file your objections else the matter will be decided as exparte.
Hearing Date: 08.01.2024
B.V. HARICHANDANA, LLB.
ADVOCATE,
TIRUPATI.

క్లారిటీ ఇవ్వండి?

నియోజకవర్గ టికెట్‌పై మంత్రిని ప్రశ్నించిన కట్టా సుధాకర్‌రెడ్డి

ప్రజాశక్తి -నాయుడుపేట: 'సూళ్లూరుపేట నియోజకవర్గ అభ్యర్థి సీటు విషయంలో సందిగ్ధం నెలకొన్న దృష్ట్యా టికెట్ ఎవరికి ఇస్తారు?' క్లారిటీ ఇవ్వాలంటూ వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కట్టా సుధాకర్ రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ప్రశ్నించారు. సూళ్లూరుపేట నియోజకవర్గ అభ్యర్థి సీటు విషయంలో నాయుడుపేట వైసిపి నాయకులు మధ్య మాటల యుద్ధం రోజు రోజుకీ పెరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. ప్రస్తుత ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పై మొదటి నుంచి జెండాను మోసిన వైసిపి నాయకులు బలపరిచి సంజీవయ్య విజయానికి కారణమైన వ్యక్తుల్ని పక్కనపెట్టి ప్రతిపక్షం నుంచి పార్టీ అధికారంలో కొచ్చిన తర్వాత పార్టీలో చేరిన వ్యక్తులకు ప్రాధాన్యం ఇవ్వడంపై కొంత మంది ముఖ్య పార్టీ నాయకులు అసహనం వ్యక్తం చేస్తూ వ్యక్తుల్ని పార్టీ విధానాలను కించపరుస్తూ విలువలు లేని రాజకీయం చేస్తున్న కిలివేటి సంజీవయ్యకు గెలిచే అవకాశం లేదని, 2024లో ఆయన్ని పార్టీ నుంచి తొలగించి కొత్త వ్యక్తికి సీటు ఇస్తారన్న ప్రచారాలు చేస్తున్నారని, మరోపక్క సంజీవయ్యతో ఉన్న కొంతమంది నాయకులు 2024లో సంజీవయ్యకు సీటు వస్తుందని, కొంతమంది ఆయనకు సీటు రాదని అసత్య ప్రచారాలు చేస్తున్నారని అందులో వాస్తవాలు లేవని సంజీవయ్య పై ఎటువంటి అభియోగాలు లేవని అధిష్టానం తప్పక సంజీవయ్యకే సీటు ఇస్తుందంటూ వాదోపవాదాలతో రాజకీయాలతో సెగలు పుట్టిస్తున్నారని పార్టీ కార్యకర్తలని, ఓటర్లని అయోమయానికి గురిచేస్తున్నారన్నారు. ఈ క్రమంలో ఇది ఇలాగే కొనసాగితే పార్టీ దెబ్బతినే అవకాశం ఉండటంతో దీనిపై సరైన స్పష్టత ఇవ్వాలని కట్టా సుధాకర్ రెడ్డి మంత్రి రామచంద్రా రెడ్డి ఇక్కడి విషయాలు వివరించారు. మంత్రి రామచంద్రా రెడ్డి వీటిపై స్పందిస్తూ పార్టీ టికెట్ ఎవరికి ఇవ్వాలన్నది అధిష్టానం నిర్ణయిస్తుందని అప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అధిష్టానం నిర్ణయిం చే వరకు నియోజకవర్గంలో ఎలాంటి గొడవలకు తావివ్వకుండా అందరూ కలసికట్టుగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని టిక్కెట్టు ఎవరికి నిర్ణయించిన గెలుపే ముఖ్యంగా అందరూ పనిచేయాలని సూచించారని తెలిపారు. ఆయన వెంట నల్లు కస్తూరయ్యా, కె ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్స్ మేనేజర్ ఎస్ కే రఫీ ఉన్నారు.

మంత్రిని ప్రశ్నిస్తున్న వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కట్టా సుధాకర్‌రెడ్డి